*<u>అరుణ్ జైట్లీ గారు తమ ఉత్తర ప్రతిపై ప్రధాన మంత్రి గారికి వ్రాసిన ఉత్తరం:</u>*


**అరుణ్ జైట్లీ**

పార్లమెంటు సభ్యులు

ప్రతిపక్ష నాయకులు

(రాజ్య సభ)

43, పార్లమెంటు హౌసు,

క్రొత్త ఢిల్లీ –110001

ఫోను:23016707. 23034883

ఫాక్సు:23793433


తేదీ: జనవరి 30, 2014

గౌరవ ప్రధాన మంత్రి గారు,

నేను జనవరి 20, 2014 నాడు వ్రాసిన ఉత్తరానికి మీరు జనవరి 28, 2014 తేదీ వ్రాసిన ఉత్తరం ద్వారా స్పందించినందుకు చాల కృతజ్ఞతలు.

మీ జవాబులో మీరిలా చెప్పారు, లోక్పాల్ అధ్యక్షుని, సభ్యుల నియామకం కొరకు విడుదల చేసిన ప్రకటన లోక్పాల్, లోకాయుక్త చట్టాల సెక్షన్ 4(5) ప్రకారము, ఆ చట్టం క్రింద ఉన్న నిబంధన 10 ప్రకారం ఉన్నది. ఈ విషయంలో మీకు ఇచ్చిన సమాచారానికి ఆధారమైన ఆలోచనను నేను సవాలు చేస్తున్నాను.

ఈ విషయానికి సంబంధించిన అంశం ఆ చట్టం యొక్క సెక్షన్ 4(4)లో ఉన్నది, సెక్షన్ 4(5)లో కాదు. సెక్షన్ 4(4)లో ఇలా చెప్పబడి ఉన్నది:

"<u>లోక్పాల్ అధ్యక్షులు, సభ్యులను ఎంపిక చేయడానికి</u>, ఏర్పాటుచేసిన ఎంపిక కమిటీ దాని ప్రక్రియను పారదర్శకముగా అదే నియంత్రించుకోవాలి."

సెక్షన్ 4(4)ను చదవడంతో మనకు స్పష్టం అయ్యేది ఏమిటంటే, లోక్పాల్ అధ్యక్షులు, సభ్యుల ఎంపిక ప్రక్రియను ఎంపిక కమిటీ నియంత్రించాలి. అంటే, లోక్పాల్ యొక్క అధ్యక్షులు, సభ్యులను ఎంపిక చేసేందుకు అవసరమైన ప్రక్రియను నిర్ణయించే అధికారం ఎంపిక కమిటీకి ఇచ్చారు. అలా, సరిపడే అభ్యర్థులను వెతికే పెట్టే సర్చి కమిటీ ఆ పదవులకు అభ్యర్థులను 'ఉద్యోగులు, శిక్షణ విభాగం' ఇచ్చిన ప్రకటన ద్వారానా లేక ప్రభుత్వంలో ఇప్పుడు అందుబాటులో ఉండే ఉత్తమ ప్రతిభను తీసుకోవాలా అనేది ప్రక్రియకి సంబంధించిన విషయం, దానిని ఎంపిక కమిటీ మాత్రమే నిర్ణయించాలి. ఇప్పటికి ఎంపిక కమిషన్ ను పూర్తిగా ఏర్పాటుచేయడంగానీ, అది సమావేశం అయినట్టు గానీ దాఖలాలు లేవు. ఆవిధంగా, లోక్పాల్ అధ్యక్షుని, సభ్యులను ఎంపికచేసే ప్రక్రియ ఇంకా ఖరారు కాలేదని తెలుస్తూనే ఉన్నది.

సెక్షన్ 4(5)ను సెక్షన్ 4(4)తో సమన్వయించి చదవాల్సి ఉన్నది. సెక్షన్ 4(4) పనికిమాలినదని లేక అది ఉనికిలో లేదు అన్న విధంగా దానిని చదవరాదు. రెండు సెక్షన్లను కలిపి చదివినపుడు సెక్షన్ 4(5) యొక్క అర్థాన్ని పరిమితం చేస్తుంది, అంటే దానిఅర్థం ఎంపిక కమిటీ అంతరంగిక పనితీరును బట్టి ఎంపిక కొరకు సర్చి కమిటీని ఎలా తయారుచేయాలనే నిబంధనలను మాత్రమే చేయవచ్చు. పదవులను అభ్యర్థులకు ఎంపిక చేసే ప్రక్రియనుండి 'పేర్కొన్న' నిబంధనలు అనేవాటిని విడదీయాలి, ఎందుకంటే చట్టంలోని సెక్షన్ 4(4) క్రింద అది ఎంపిక కమిటీ యొక్క అధికారంగనుక. ప్రభుత్వం దాని యంత్రాంగం ద్వారా, శాశన నిర్నయ తోడ్పాటులేని విధంగా చేసిన నిబంధనల క్రిందఉన్న నిబంధన 10, ఎంపిక కమిటీకి సెక్షన్ 4(4) క్రింద సంతరించిన అధికారాన్ని పూర్తిగా నీరుగార్చ గలదు.

చట్టం చాలా స్పష్టంగా ఉన్నది. ఎంపిక ప్రక్రియను ఎంపిక కమిటీ మాత్రమే నిర్ణయించాలి. నిబంధనలు నిర్నయించగలిగినది సర్చి కమిటీ సరైన అభ్యర్థుల పట్టికను ఎలా తాయారు చేయాలనేది మాత్రమే. ఈ రెండింటి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గమనించాలి. అదిగనుక చేయకుంటే సెక్షన్ 4(4) నిరుపయోగం అవుతుంది.

అందువలన నేను కోరేది ఏమిటంటే, ప్రభుత్వం ప్రతిపాదించిన వాదనను పునరాలోచించాలి. ఈ పదవులను ఎలా పూరించాలన్న నిర్ణయం ఎంపిక కమిటీది మాత్రమే, సర్చ్ కమిటీది కాదు.

గౌరవంతో,

మీ భవదీయులు,

(అరుణ్ జైట్లీ)

చేరవలసిన వారి చిరునామా:

డాక్టర్ మన్మోహన్ సింగ్ గారికి

భారత ప్రధాన మంత్రి,

సౌత్ బ్లాక్,

క్రొత్త ఢిల్లీ.